# ఈ రోడ్డుపై ప్రయాణం ఎలా?



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రధాన రహదారిపై ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. రోడ్డు గుంతల్లో వర్షపు నీరు నిలిచి ఎక్కడ ఏ గుంత ఉందో తెలియక ప్రయాణికులు పడుతూ లేస్తూ ప్రయాణాలు చేస్తున్న చేస్తూ నాన్నఇబ్బందులు పడుతున్న అధికారులు, పలు పార్టీల నాయకులు మాత్రం పట్టించుకోవడం లేదు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని ఓడేడ్ , మంథని ప్రధాన రహదారి అయినా ముత్తారం, కాసర్ల గడ్డ, కేషనపల్లి, దర్యాపూర్ గ్రామాల రహదారులు గుంతలు పడి అధ్వానంగా ఉండటంతో పాదచారులు, వాహనచోదలు నరక యాతన పడుతున్నారు. ఈ రహదారిపై ప్రయాణం చేయడానికి ద్విచక్ర వాహన దారులు భయాందోళన చెందుతున్నారు. ఈ రహదారిపై ప్రయాణం చేయడానికి ద్విచక్ర వాహన దారులు భయాందోళన చెందుతున్నారు.ఓడేడ్ ప్రధాన


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 10 | జులై | 2024

పేజీలు 5


# చెడువ్యసనాల జోలికెళ్లొద్దు

## సమాజం నుండి యువత మంచిని నేర్చుకోవాలి




జిల్లా ఎస్‌పి అశోక్‌కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి :** సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమంలో బాగంగా మంగళవారం స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ యవత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉందన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్‌స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు. కావున డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో ఉన్నత లక్ష్యాల ను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ప్రస్తుత రోజుల్లో అనేక సైబర్ మోసాలు బాగా పెరిగాయని, వీటి నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల బారిన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా టోల్ ఫ్రీ నెంబర్ 1930 ను ఆశ్రయించాలి అన్నారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వీడియోల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. డ్రగ్స్ నివారణలో యువత యొక్క పాత్రపై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థిని, విద్యార్థులకు ఎస్పీ అశోక్ కుమార్ బహుమతులు ప్రధానం చేశారు. డిఎస్పి రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉల్లంఘనలు పట్టవా?




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ నగరంలో వైన్‌షాపులు నిబంధనలు ఉల్లంఘిస్తూ ఉదయం సమయ పాలన కాకముందే వైన్సులు తీస్తున్నారని, వీరిపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ కరీంనగర్ నగర సమితి ఆద్వర్యంలో మంగళవారం అర్బన్ ఎక్సైజ్ ఎస్ఐ రాబర్ట్‌కు వారి కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో అంబేద్కర్ స్టేడియం ఎదురుగా ఉన్న రెండు వైన్‌షాపులు విచ్చలవిడిగా సమయపాలన కాకముందే షాపులు తెరుస్తూ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైన్‌షాపులకు కనీసం పార్కింగ్ స్థలాలు లేవని, రోడ్డుపైనే మందుబాబులు పార్కింగ్ చేస్తూ వైన్‌షాపులకు వెళుతున్నారని, కనీసం అటువైపు ఏ అధికారి కన్నెత్తి చూడడం లేదని ఆక్రోషం వ్యక్తం చేశారు. సాయంత్రం వేళల్లో వైన్‌షాపుల ముందు నుంచి నడవాలంటే మహిళలు, విధ్యార్థులు, వాకర్స్, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మందుబాబులు రోడ్డుపైనే ఓపెన్ డ్రంక్ చేస్తున్న పట్టించుకునే నాధుడే లేడని విమర్శించారు. వైన్‌షాపుల వద్ద నున్న పర్మిట్ రూములు మరుగుదొడ్లను తలపించేలా ఉన్నాయని, చెత్తాచెదారంతో నిండిపోయిన పర్మిట్ రూములు చూస్తేనే అసహ్యం వేసేలా ఉన్నాయన్నారు. ఇంత దారుణంగా ఉన్న ఏ ఒక్క అధికారి తనిఖీలు చేయకపోవడం చూస్తుంటే అధికారులు ఎంత అవినీతి మత్తులో మునిగిపోయారని అర్థమవుతోందన్నారు. ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న అంబేద్కర్ స్టేడియం ఎదురుగా ఉన్న వైన్‌షాపులను తనిఖీలు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఎక్సైజ్ అధికారులను కోరారు. లేని పక్షంలో సిపిఐ నగర సమితి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమం వైన్‌షాపుల ముందు చేపడతామని వారు హెచ్చరించారు.

# రైతు నేస్తంతోనే సాగులో మెళకువలు

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** పంట సాగులో ఎదురయ్యే సమస్యలను అధిగమించడంతో పాటు అధిక దిగుబడి కొరకు మెలకువలు అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతువేదికలో నిర్వహించిన రైతు నేస్తం 15వ ధారావాహిక కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆర్. శ్రీనివాస్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో వరి పంటలో స్వల్పకాలిక రకాల సాగు, కలుపు యాజమాన్యంపై రాష్ట్ర స్థాయి శాస్త్రవేత్తల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు మిలింద్ కుమార్, వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, డివిజనల్ స్థాయి వ్యవసాయ విస్తరణ అధికారులు ఉన్నారు.

# చెత్త శుద్ధీకరణతో ప్రయోజనాలు



**ప్రజా పక్షం/పెద్దపల్లిప్రతినిధి :** చెత్త శుద్దెకరణతో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట శివారులోని పెద్దపల్లిమున్సిపల్‌డంప్ యార్డ్ వద్ద ఏర్పాటు చేసిన బయోమైనింగ్ మిషన్ (చెత్తశుద్ధికరణయంత్రాన్ని) మంగళవారం ఎమ్మెల్యే కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాల్లో వెలువడ్డ చెత్త డంపింగ్ యార్డులో ఏళ్ల తరబడి నిల్వ ఉండి సమస్యలు ఏర్పడుతున్నాయని, శుద్ధి చేస్తే దాని నుండి రైతులకు ఉపయోగపడే ఎరువులు అందించవచ్చన్నారు. మిగిలిన ము పదార్థాలు ఇతర అవసరాలకు ఉపయోగించవచ్చని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, బూతగడ్డ సంపత్, ఎరుకల కల్పన రమేష్, సాబీర్ ఖాన్, మేనేజర్ శివప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంమోహన్ రెడ్డి, నాయకులు సందనవేన రాజేందర్, మస్రత్, కొమ్ము శ్రీనివాస్, కొమ్ము అభిలాష్, కొమ్ముకరుణాకర్, గజ్జెల కనుకయ్య పాల్గొన్నారు.

# బొంకూరులో నిరుపయోగంగా మారిన స్మశాన వాటిక

ప్రజాపక్షం / గొల్లపల్లి : గత ప్రభుత్వ హయాంలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద గ్రామంలో నిర్మించిన స్మశానవాటికలో సరైన సౌకర్యాలు లేక నిరుపయోగంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలంలోని బొంకూర్‌లో ఉపాధి హామీ పథకం క్రింద పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో వైకుంఠధామం నిర్మించినారు. అయితే గత రెండేళ్ల క్రితం గాలి దుమారానికి వైకుంఠధామం పైకప్పు రేకులు మొత్తం లేచిపోయి దూరంగా పడ్డాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో గ్రామ ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కై నాసిరకంతో వైకుంఠధామం నిర్మించారని, దీంతో అది నిర్మించిన కొద్ది రోజులకే ఇలా జరిగిందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా వైకుంఠధామం దగ్గర నీటి సౌకర్యం లేక అంత్యక్రియల అనంతరం ప్రజలు బయటకు వెళ్లి పంట పొలాల బోర్ల వద్ద, చెరువు, కుంటలలో లేదా ట్యాంకర్ ద్వారా స్నానాలు చేయాల్సి వస్తోందని ప్రజలు పేర్కొన్నారు. అలాగే సరైన విద్యుత్ సౌకర్యం లేక రాత్రి వేళల్లో నిర్వహించే అంత్యక్రియలకు తిప్పలు తప్పడం లేదని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామ పంచాయతీదే నిర్వాహణ బాధ్యత అయినప్పటికీ వైకుంఠధామం దగ్గర కరెంటు లైట్లు ఏర్పాటు చేయలేదు, బోర్ వేయలేదు మోటార్లు బిగించలేదు.రెండుబర్నింగ్ ప్లాట్‌ఫాంలు, స్నానాల గదులు నిర్మించిన చుట్టు ప్రహారీ లేదు. మౌలిక సదుపాయాలుకల్పించకుండాప్రభుత్వం వెచ్చించిన లక్షలాది రూపాయల నిధులు బూడిదలో పోసిన పన్నీరుగా మారాయని అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వైకుంఠధామానికి విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని, గాలికి కొట్టుకపోయిన రేకుల షెడ్డుకు మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలనీ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్థిక సాయం అందజేత



ప్రజాపక్షం/ గొల్లపల్లి : గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ దుమల్ల గంగయ్య గుండె పోటు వల్ల ఆకస్మికంగా ఇటీవల చనిపోగా గ్రామస్థులు 43,200 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. రాఘవపట్నం, గంగాదేవిపల్లె గ్రామ ప్రజలు చందాల రూపకంగా 43200 రూపాయలు జమ చేసి వారి యొక్క కుటుంబానికి ఇవ్వడం జరిగింది. అలాగే ఇటువంటి కార్యక్రమాలకు ఆపదలో వున్న కుటుంబాలకు రాఘవపట్నం, గంగాదేవిపల్లె ప్రజలు చేయూత అందిస్తున్నారని వారి సహకారం మరువలేమని మాజీ వార్డ్ మెంబర్ చిటాల శ్రీకాంత్ అన్నారు. ఆర్థిక సాయం అందించిన వారందరికీ మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాగం శంకరయ్య, మాజీ ఎంపీటీసీ బుర్ర రాజేందర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఒడ్నాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

ప్రజాపక్షం/మెట్ పల్లి : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్‌రావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. వానాకాలంలో మలేరియా పైలేరియా అతిసారా, మెదడువాపు, డెంగీ, చికన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చన్నారు. వర్షపు నీరు నిల్వ ఉన్న చోట ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. ఎక్కువ నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలో దోమలు పెరుగుతాయి ప్రతి వార్డుల్లో మున్సిపల్ కార్మికులతో మురికి కాలువలు పరిశుభ్రం చేయించి బ్లీచింగ్ ఫాగింగ్ చేయించాలి. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలి. చిన్నపాటి జ్వరం వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించుకోవాలని సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు పేర్కొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లకు సదుపాయాలు

ప్రజాపక్షం / జగిత్యాల ప్రతినిధి : జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్లకు త్వరలోనే మౌలిక సదుపాయాలను కల్పిస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్లు మంజూరు చేసిందన్నారు. మంగళవారం డబల్ బెడ్ రూం ఇండ్ల పనులను, డ్రైనేజీలు, ట్రాన్స్ ఫార్మర్ లు, సెప్టిక్ ట్యాంక్, వివిధ అభివృద్ధి పనులను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఈఈ లు రహమాన్, శేఖర్‌రెడ్డి, డిఈలు రాజేశ్వర్, మిలింద్, జలంధర్, ఏఈ లు, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శీత్లాభవానీ వేడుకలు



ప్రజాపక్షం / మల్లాపూర్ : గిరిజనుల ఆరాధ్య దైవమైన శీత్లా భవాని అమ్మవారి వేడుకలను మల్లాపూర్, వేంపల్లి, సిరిపూర్ గ్రామాలలో మంగళవారం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు ప్రత్యేక నైవేద్యాలు వండుకుని అమ్మవారికి సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. తమ పిల్లాపాపలు బాగుండాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. కాగా వేడుకల్లో స్థానిక తహశీల్దార్ వీర్ సింగ్, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల ఇబ్బందులు



ప్రజాపక్షం/ జైపూర్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలందరికీ ఆర్‌టిసి బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించి మహిళల అభిమానాన్ని పొందుతుంది. మహిళలకు ఉచిత ప్రయాణం నుండి ఆర్‌టసి సంస్థ లాభాల్లో నడుస్తుందని అనేకమంది నాయకులు అధికారులు చెప్తున్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్‌టిసి సేవలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రతిరోజు జిల్లా కేంద్రమైన మంచిర్యాలకి జైపూర్ మండలంలోని అనేక మంది మహిళలు అనేక రకాలైన పనుల మీద వచ్చి వెళ్తూ ఉంటారు. కేవలం మంచిర్యాల నుండి జైపూర్, శివారం, చెన్నూరు వరకు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం మాత్రమే బస్సు సౌకర్యం ఉంది. దీనివల్ల మహిళా ప్రయాణికులు గంటల కొద్ది బస్టాండ్‌లలో బస్సుల కోసం ఎదురు చూస్తూ ఉంటున్నారు. మంగళవారం రోజున జైపూర్ బస్ స్టాప్ ప్రాంతంలో ఆర్‌టిసి బస్సు ఆపకుండా వెళ్లడంతో ఉదయం నుండి ఎదురుచూస్తున్న మహిళలు తీవ్ర అసంతృప్తిని తెలియజేస్తూ ఆటోలలో వెళ్లిపోయారు. స్థానిక మండల నాయకులు, ప్రజాప్రతినిధులు బస్సుల సంఖ్యను పెంచే విధంగా అధికారులతో మాట్లాడి మంచిర్యాల నుండి జైపూర్ శివారం మీదుగా మెరుగైన ఆర్‌టిసి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## మాజీ ఎంపిటిసికి సత్కారం



ప్రజాపక్షం/బాన్సువాడ:బాన్సువాడ మండలంలోని హన్మాజిపేట గ్రామ ఎంపిటిసిగా సుధాకర్ రెడ్డి పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగామంగళవారం గ్రామస్తులు ఆయనను ఘనంగా సత్కరించారు. పలువురు మాట్లాడుతూ ఎంపిటిసిగా సుధాకర్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తీర్చడంలో ముందున్నారని, పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తిచేసినందుకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపిటిసి సుధాకర్‌రెడ్డిని పలువురు సత్కరించారు. సొసైటీ చైర్మన్ సంగ్రం నాయక్, నాయకులు బందారి బాలయ్య, రంగారి గారి సాయిరాం, శివారెడ్డి, శివ, భాస్కర్, కార్యకర్తలు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాసుల బాలరాజుకు గౌరవం దక్కింది

ప్రజాపక్షం/బాన్సువాడ: కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్‌కు పదవి ఉత్తర్వులు రావడంతో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్ మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన కాసుల బాలరాజుకు పార్టీ అధిష్టానం గుర్తించి పదవి కట్టబెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడమే కాకుండా క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన వ్యక్తికి సముచిత స్థానం దక్కిందన్నారు. పార్టీని నమ్ముకుని నడిచిన నాయకున్ని గుర్తించే పార్టీ కాంగ్రెస్ అన్నారు. కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్, నాయకులు శ్రీనివాస్ రావు, సాయిలు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు విస్మరిస్తే ఆందోళనలు ఖాయం

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్: బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ ప్యాకర్స్, నెలసరి ఉద్యోగులు, బీడీ కార్మికులకు, రేవంత్‌రెడ్డి సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టి.యు) ఆధ్వర్యంలో మంగళవారం రోజున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏవోకి వినతి పత్రం అందజేశారు.తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్‌యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది బీడీ పరిశ్రమపై ఆధారపడి బ్రతుకుతున్నారని,బీడీ పరిశ్రమ రోజు రోజుకు క్షీణించి నెలకు 10,12 రోజుల్లో ఒక రోజుకు ఒక పూట పని మాత్రమే దొరుకుతుందని కార్మికులు పని లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని,బీడీ కార్మికులను ఆదుకోనడానికి ఆనాటి తెలంగాణ ప్రభుత్వం 2013లో ఇచ్చిన హామీ ప్రకారం వెయ్యి రూపాయలు 2018 ఎన్నికల్లో 2016 రూపాయల జీవన భృతి ఇస్తామని ప్రకటించి జిల్లాలో 60 వేల మందికి మాత్రమే అమలు చేస్తున్నారు.మిగతా 40,000 మందికి జీవన భృతి అందడం లేదని అనేక సార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడని,అందుకే గత ప్రభుత్వాన్ని మార్చారన్నారు.2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సకల ప్రజలను దారిద్ర రేఖ దిగువన జీవిస్తున్న వారిని ఆదుకోవడానికి చేయూత పథకం కింద నాలుగు వేల రూపాయలు జీవన భృతి ఇస్తామని ప్రకటించారు.ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల గడుస్తున్న పెన్షన్ల ఆచూకీ మర్చిపోయార ఎద్దేవా చేశారు.ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న నిరుపేద కార్మిక కుటుంబాలు బీడీ పరిశ్రమలో కీలక వ్యక్తులుగా మారినా బీడీ ప్యాకర్స్ నెలసరి ఉద్యోగులకు పి.ఎఫ్ కలిగి ఉండి పుర్షులైనందుకు మాత్రమే అప్పటి తెలంగాణ కెసిఆర్ ప్రభుత్వము జీవన భృతి ఇవ్వలేదని,ఈ ప్రభుత్వమైనా ఆంక్షలు పెట్టకుండా జీవో ప్రకారం పి.ఎఫ్ కలిగిన వారందరికీ జీవన భృతి ఇస్తామని 2014 ఫిబ్రవరి 28 కటాఫ్ తేదీని ఎత్తివేస్తామని ప్రకటించి ఉన్నారు. కానీ 9 సంవత్సరాల నుండి ఆనాటి ప్రభుత్వం ఏ ఒక్క కొత్త కార్మికురాలు గాని కార్మికుడికి గాని జీవనభృతి అందించలేకపోయారు.కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఎన్నో ఆశలు పెట్టుకొని ఎదురు చూస్తున్న కార్మికులకు మనోధైర్యం ఇవ్వాలని,వారికి చేయూత పథకం కింద నాలుగు వేల రూపాయలు జీవనభృతి మంజూరు చేసి పేద కుటుంబాలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. పి.ఎఫ్ కలిగి ఉన్న కార్మికులకు జీఓ,యంఎస్.నెం.38 ద్వారా జీవన భృతి అందజేస్తామని అప్పటి ప్రభుత్వ సెక్రటరీ సందీప్‌కుమార్‌సుల్తాన్యప్రకటించారు.కానీనేటికీ అమలు కావడం లేదని మండిపడ్డారు. జిల్లా అధ్యక్షుడు ఎమ్.బక్కన్న, సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న,పీవోడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మి ,జిల్లా నాయకులు గంగామణి,విజయ,లక్ష్మి ,కమల,పోశెట్టి,రాజేందర్,ఎల్లయ్య,ఫిరోజ్,వెంకటేష్,శ్రీనివాస్,తో పాటు బీడీ ప్యాకర్స్ నెలసరి ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో కంటి పరీక్షలు

ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలో స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనం నందు విశ్రాంత ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. విశ్రాంత ఉద్యోగులు, ఆరోగ్య శ్రీ కార్డు కలిగిన వారు హాజరై కంటి పరీక్షలు చేపించుకున్నారు. శరత్ మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ హన్మకొండ నుండి వచ్చిన ప్రత్యేక బృందం కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు హంసల్, నవీన్ పాల్గొని పరీక్షల నిర్వహించి అవసరమైన వారిని శస్త్ర చికిత్సకు రెఫర్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్త్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు ఉన్నవారు ఆరోగ్య శ్రీ కింద వచ్చేటటువంటి ఆపరేషన్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం. జయదేవ్ అబ్రహం, ఉపాధ్యక్షులు భావనలపల్లి నరసయ్య, కార్యదర్శి శివప్రసాద్, సునీల్, అన్వర్, అహెమద్, కె.నర్సయ్య తో పాటు స్థానిక ప్రజలు, విశ్రాంత ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్‌కు అంతరాయం.. సహకరించండి



**ప్రజాపక్షం/కడెం :** విద్యుత్తు లైన్ల మరమ్మత్తులలో భాగంగా రేపు బుధవారం ఉదయం 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు కడెం మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డి.ఈ నాగరాజు తెలిపారు.మంగళవారం కడెం ప్రాజెక్టుకు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక లైన్ల మరమ్మత్తుల పనులను వారు పరిశీలించి మాట్లాడారు.మండలంలో నాణ్యమైన విద్యుత్తు సరఫరాలో భాగంగ రేపు ఉదయం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ప్రజలు గమనించి సహకరించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో కడెం,దస్తురాబాద్ మండలాల విద్యుత్ శాఖ అధికారులు సుమన్,శ్రీనివాస్ విద్యుత్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

**ప్రజాపక్షం/తిర్యాని :** పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను సిఇఐఆర్ యాప్ ద్వారా ట్రేస్ చేసి బాధితురాలికి అందజేసినట్లు తిర్యాని ఎస్ఐ చుంచు రమేష్ తెలిపారు. తిర్యాని మండల కేంద్రానికి చెందిన అల్లం గంగ తన సెల్ ఫోన్‌ను నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ఎక్కడో పడిపోయిందని తిర్యాని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా సిఇఐఆర్ యాప్ ద్వారా ఆ సెల్ ఫోన్‌ని కనిపెట్టి మంగళవారం బాధితురాలికి అందుజేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

**ప్రజాపక్షం/నేరడిగొండ :** జాతీయ రహదారి 44పై సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన డ్రైవర్ వడివేలు తంగావెల్(31) అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్సై శ్రీకాంత తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తమిళనాడు నుండి ఢిల్లీకి రబ్బర్ లోడ్ తో వెళ్తుండగా సడన్‌గ ఆరేపల్లి వద్ద లారీ మోరయించడంతో బండిని ఆపి ఇంజన్ నడుస్తుండగా హ్యాండ్ బ్రేక్ వేయకుండా వెనక టైర్ వద్ద మరమ్మత్తులు చేపడుతుండగా లారీ నడుస్తూ డ్రైవర్ పైకి వెళ్లడం వల్ల మృతి చెందాడని తెలిపారు.మృతదేహాన్ని పంచనామ కోసం ఆసుపత్రికి పంపడం జరిగిందని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్నున్నామని ఎస్సై పేర్కొన్నారు.

## ఆద మరిచారో అంతే.. ప్రమాదకరంగా కల్వర్టు



**ప్రజాపక్షం/నేరడిగొండ :** జాతీయ రహదారి 44 నుండి బోథ్,మహారాష్ట్ర వేళ్లే అంతర్రాష్ట్ర రహదారి చించోలి హనుమాన్ టెంపుల్ వద్ద గల బ్రిడ్జి గత కొంత కాలంగా కోతకు గురై ప్రమాదబరితంగా మారడం వల్ల పగలు,రాత్రులలో రహదారి తెలియని చోదకులు గుంతలో పడి అనుకోని ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వాహన చోదకులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం పొంచి ఉన్న బ్రిడ్జి వద్ద మరమ్మత్తులు చేపట్టలని కనీసం సేఫ్టీ కి సంబంధించిన సూచిక బోర్డులను పెట్టాలని సమస్యను త్వరగా పరిష్కరించాలని అంటున్నారు.

## విద్యార్థులకు పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి పెట్టాలని కాగజ్ నగర్ సిఐ శంకరయ్య, ఎస్ఐ అంజయ్య అన్నారు. మంగళవారం జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల వసుంధర జూనియర్ కాలేజీలో విద్యార్థినీ విద్యార్థులకు వివిధ అంశాలపై పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం సిఐ శంకరయ్య మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు, చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైనట్లయితే టోల్ ఫ్రీ నెం1930కు ఫోన్ చేయాలని, మహిళల భద్రత, బాల్యవివాహాల నిర్మూలనకు డయల్ 100కు ఫోన్ చేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపాలని, హెల్మెట్, సీటు బెల్ట్ ధరరించి వాహనాలు నడపాలని, 18 సంవత్సరాలు నిండని పిల్లలు వాహనాలు నడుపరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ టౌన్ సిఐ శంకరయ్య, ఎస్ఐ అంజయ్య, విద్యార్థులు, పోలీస్ కళాబృందం సభ్యులు పాల్గొన్నారు .

## ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కడెం :** మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్ లో రాష్ట్ర పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ మంత్రి ధనసరి సీతక్క జన్మదిన వేడుకలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంకి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేట్ హాజరై కేక్ కట్ చేసి నాయకులకి తినిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతు మంత్రి సీతక్క హయాంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ని అభివృద్ధి పథం లో నడిపిస్తుంది అని గతం లో ఆమె ప్రజల్లో ఉంటూ సమస్యలు పై నిరంతరం కృషి చేసారని ఎప్పుడు ప్రజల వైపు ఎంచుకునే మార్గమే అందరికి స్ఫూర్తి అని అన్నారు.సీతక్క కి నియోజకవర్గం తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ సత్యం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రామేష్ వర్మ,ఎస్.సి సెల్ జిల్లా అధ్యక్షులు శంకార్ నాయకులు రమేష్ రావు,నరేందర్ రెడ్డి,గొల్ల వెంకటేష్,భూషణ్ బొడ్డు గంగన్న,తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** మండలంలోని ఉచ్చమల్ల వాగు జలాశయంలో (చెరువు) శిఖం భూమిని ఆక్రమించిన కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని తహాసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ (ఆర్ఐ) కి చేడ్వాయి గ్రామానికి చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు, సంఘ సభ్యులతో కలసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బోయిరే సోమన్న మాట్లాడుతూ ఉచ్చమల్ల వాగు జలాశయంలో చెరువు శిఖం సుమారు 129 ఎకరాలు ఉంటుందని పూడిక తీతలు లేక పోవడంతో నీటి మట్టం తగ్గిందని శిఖం చెరువు లోపల పోయిన భూములను కొంత మంది దౌర్జన్యంగా కబ్జా చేసి సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచ్చమల్ల వాగు జలాశయం ప్రభుత్వ పరంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం రి.నెం. 19 తో ఏర్పాటై ఉందని ఇందులో చేపల వేట కొనసాగించి 83 బెస్తా మత్స్యకార కుటుంబాలకు సంబంధించిన సుమారు 252 మంది అధారపడి జీవిస్తున్నమని, నీటి మట్టం తగ్గడం వల్ల తమ జీవనోపాధికి తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే శిఖం లోపల ఉన్న భూములను ఎవరు కూడా కల్టివేషన్ చేయరాదన్న ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా మేము నడుచుకుంటున్నామని తెలిపారు.గ్రామ నాయకులు చౌదరి శ్రీనివాస్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు, బి. మల్లేష్ సంఘం కార్యదర్శి జి. మల్లేష్, సంఘ సభ్యులు వాగయ్య, భికారు, గంగారాం, నానాజీ, బండు, చంద్రయ్య, శ్రీనివాస్, రమేష్, బాపు, గణపతి, శంకర్, నగేష్ కిషన్, బుదయ్య మత్స్యకారులుపాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి దినోత్సవం



**ప్రజాపక్షం/భైంసా:** భైంసా లోని వివేకానంద చౌక్ లో జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమనికి నిర్మల్ జిల్లా ఎస్.ఎఫ్.ఎస్ కన్వీనర్ శివ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి జాతీయ విద్యార్థి దినోత్సవం మనమందరం ఘనంగా జరుపుకొని ఈ సందర్భంగా మనంమందరం దేశ ధర్మ రక్షణకై నేటి విద్యార్థులు రేపటి పౌరులుగా, ఐక్యత చాటుతూ దేశ భవిష్యత్తుకై ముందుకు అడుగేస్తూ భారతదేశ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటిఇ చెప్పుతూ ముందుకెళ్లాలని అన్నారు. భైంసా నగర కార్యదర్శి చంద్రకాంత్ మాట్లాడుతూ దేశం కోసం పని చెయ్యాలి,సమాజం లో మార్పు తీసుకురావడంలో యువత పాత్ర చాలా అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సాయికిరణ్,అక్షయ్,సందీప్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించండి



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** నిర్మల్ జిల్లాలోని మండలాల్లో,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో,పని చేసిన కార్మికులకు,పెండింగ్లో ఉన్న కూలీ డబ్బులను వెంటనే జిల్లా అధికారులు రిలీజ్ చేసి,కూలీలను ఆదుకోవాలని,ఏఐకేఎస్ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.ఆర్.ఉపాలి అన్నారు.రెండు మూడు రోజుల్లో పెండింగ్ బిల్లులను చెల్లించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని,ఆయన హెచ్చరించారు.కొంతకాలంగా కూలీలకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల,వారి కుటుంబాలపై ఆర్థిక భారం పడి అప్పుల పాలవుతున్నారని,దాంతో పాటు ప్రతి కూలికి 100 రోజుల పని కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పేద,బలహీన వర్గాలకు,సంబంధించిన ప్రతి కార్మిక కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పటేల్ రమేష్‌రెడ్డితో భేటీ

**ప్రజాపక్షం/లక్ష్మ ణచందా:** మంగళవారం హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో టీ.పీ.సీ.సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీ.సీ.సీ.బీ వైస్ చర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.వారికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిస్థితులను చర్చించారు.వీరి వెంట తాజా మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకట్ రాజు మండల యువ నాయకులు,నరేష్,సురేష్ రెడ్డి,సుమన్ తదితరులున్నారు.

## శ్రీ విజ్ఞాన్ మోడల్ స్కూల్‌లో మెహందీ వేడుకలు



**ప్రజాపక్షం/దిల్వార్పూర్ :** మండలంలోని గుండంపల్లి గ్రామంలోని శ్రీ విజ్ఞాన్ మోడల్ స్కూల్ లో ఆషాడ మాసం ప్రారంభం అయిన సందర్భంగా పాఠశాలలో మంగళావారం రోజు మెహందీ వేడుకలు జరపడం జరిగిందని ప్రిన్సిపల్ ఉమామహేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయురాలు విద్యార్థులు చేతికి గోరింటాకు పెట్టుకొని,మళ్ళీ మన పాత రోజులను గుర్తు చేసే విధంగా వేడుకలను జరుపుకున్నమన్నారు.తదనంతరం పాఠశాల కరస్పాండెంట్ శ్రావణ్ కుమార్,ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి విద్యార్థులకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల జరిగే ప్రయోజనాలపై వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చేనిగారపు నాగరాజుకు పురస్కారం

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ఉద్యమ గాయకుడు,ధూమ్ ధాం కళాకారుడు,యాంకర్ చేనిగారపు నాగరాజు ను ఉద్యమ గానకోకిల పురస్కారంకు ఎంపిక చేసినట్లు ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేకలచంద్రశేఖర్‌యాదవ్ సోమవారంతెలిపారు.ఉద్యమాల,పోరాటాలకు ఆయువు పట్టయిన ఉత్తర తెలంగాణ ప్రాంతంలో సహజ వనరులు, నిధులు, ఇసుక, క్వారీ, బొగ్గ,నీ ళ్లు సమృద్ధిగా ఉన్నాయన్నారు.ఉద్యమ గాన కోకిల అవార్డును ఈ నెల 12న కరీంనగర్ ప్రెస్ భవన్‌లో ఆవిర్భావ సమావేశం నిర్వహిస్తున్నామని, సన్మానం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## ఆషాఢ మాస వేడుకలు

ప్రజాపక్షం/బైంసా : పట్టణంలోని బిజెపి మహిళా మోర్చా అధ్వర్యంలో ఎస్.ఎస్.జిన్నింగ్ ఫ్యాక్టరీ లో ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు వేడుకలను జరుపుకున్నారు. మహిళ నాయకురాళ్లంతా కలిసి చేతులకు గోరింటాకు పెట్టుకున్నారు.ఆడపడుచులు ఆషాఢమాసంలో గోరింటాకు ధరించడం ఆనవాయితీ,మహిళలు పసుపు,కుంకుమ ఒకరినొకరు పెట్టుకొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.మహిళ మోర్చా జిల్లా నాయకురాలు రజిని,మహిళా మోర్చా ముధోల్ అసెంబ్లీ కన్వీనర్ సిరం సుష్మ రెడ్డి,మండల నాయకులు అనసూయ,సుజాతసరస్వతి,తదితరులు పాల్గొన్నారు.

## అధికారికి సన్మానం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పదోన్నతి పొందిన సందర్భంగా ఏఈ.బూర ఉమా శంకర్ బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్,బిజెపి నాయకులు అంకం శ్రీనివాస్ల పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా సేవలు అందిస్తూ ఉన్నత పదవులు పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.వారితో పంచాయతీరాజ్ ఏఈ నిర్మల్ దేవదాస్ తదితరులు ఉన్నారు.

## చీమన్‌పల్లిలో శీత్ల పండగ

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ : బం జారాలకు ముఖ్యమైన పండగ శీతల పండగ అని తండా పెద్దమనిషి శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని చీమన్‌పల్లిలో శీతల పండగ ఘనంగా జరుపుకున్నామన్నారు. తండవాసుల ఆధ్వర్యంలో శీతల్ పండగ భక్తిశ్రద్ధలతోట జరుపుకున్నామన్నారు. మహిళలు, యువతులు వారి కోరికలు నెరవేరాలని సాంప్రదాయ బద్ధంగా నృత్యాలు చేస్తూ సంతోషంగా పండగను జరుపుకున్నామన్నారు. సర్వత్రా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో విఠల్‌నాయక్, బలరాం, రవి దేశాయి రమేష్ పాల్గొన్నారు.

## మృతురాలి ఆచూకీ తెలిస్తే వివరాలు తెలపండి

ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండలంలోని కాసర్ల గడ్డ నుండి పారుపల్లికి వెళ్లే ప్రధాన రహదారికి ప్రక్కనే ఉన్న వ్యవసాయ బావిలో గోనె సంచిలో మహిళ శవం లభ్యమైన విషయం తెలిసిందే. కానీ మృతురాలు ఎవరు అనేది పూర్తి వివరాలు తెలియ రాలేదు.దీంతో ముత్తారం పోలీసులు మృతురాలి వివరాలు తెలిస్తే చెప్పాలంటూ ఒక పోస్టర్ ప్రకటన విడుదల చేశారు.వివరాలు: పై మహిళా మృతురాలు ఆకు పచ్చ చీర మరియు జాకెట్ లను ధరించి ఉండి సుమారు 35 నుంచి 50సంల మధ్యకలిగి, 5 ఫీట్ల ఎత్తు ఉండి, తెలుపు రంగులో కలదు కుడి చెయ్యి ఉంగరం వేలుకు రాగి ఉంగరం ఉండి,వెండి చేతి కడెం ఉంది అన్నారు.ఈ దిగువ ఫోటోలో కనిపిస్తున్న గుర్తు తెలియని మహిళా మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినచో,మంథని సిఐ ఫోన్ నెంబర్ 8712656528,ముత్తారం ఎస్సై ఫోన్ నెంబర్ 8712656531 లకు సమాచారం ఇవ్వాలన్నారు.

# టెలిమెడిసిన్‌లోనూ వైద్యులు భాగస్వాములు కావాలి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా నూతన పాలనాధికారిగా బాధ్యతలు చేపట్టిన అభిలాష అభినవ్ కు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఐఎంఏ ప్రతినిధులు కలిసి ప్రత్యేక పూల మొక్కలను,నిర్మల్ జిల్లా చరిత్ర,కవుల పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వ,ప్రైవేటు వైద్యులంతా కలిసి ప్రత్యేక వైద్య శిబిరాలను,అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని,టెలిమెడిసిన్ లో కూడా వైద్యులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐ.యం.ఏ అధ్యక్షుడు డాక్టర్ మురళీధర్,డాక్టర్ అప్పాల చక్రధారి,ప్రధాన కార్యదర్శి ప్రమోద్ చంద్ర రెడ్డి,సమాచారం ప్రతినిధి డాక్టర్ ఉప్పు కృష్ణం రాజు,డాక్టర్ రామ కృష్ణ,డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు

ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి : రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా 2024 విద్యా సంవత్సరానికి స్ప్రింగ్ సీజన్‌కు గాను విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించేమైనార్టీవిద్యార్థులకు(ముస్లీం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, బుద్ధిస్టులు, పార్శీలు) సిఎం విదేశీ విద్యా పథకం (సిఎం ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ పథకం) కింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి కె.కృష్ణవేణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిగ్రీలో 60 శాతం మార్కులుండి పీహెచ్‌డీ చేయాలనుకునే వారు మాత్రమే అర్హులని, ఈ పథకం ద్వారా లబ్ధి పొందు విద్యార్థులు స్ప్రింగ్ సీజన్ 2024 (జనవరి 2024 నుండి జూలై 2024) వరకు ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండవలెనని తెలిపారు. అర్హతలున్న విద్యార్థులు ధ్రువపత్రాలతో ఆన్‌లైన్ ద్వారా చేయుటకు ప్రారంభపు జూలై 8 అని, చివరి తేది ఆగస్టు 8 లోగా దరఖాస్తు చేసుకోని ఆగస్టు 27 లోగా దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్ చేయుటకు వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ఉన్నతంగా ఎదగాలని ఆమె సూచించారు.

## గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలి



ఎంపిడిఓ లలిత

ప్రజాపక్షం/ముత్తారం : గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో లలిత అన్నారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్, ఉపాధి హామీ ఏపీవో తోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ముత్తారం మండల పరిధిలోని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలుగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో మొక్కలు నాటేందుకు కార్యక్రమాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. వర్షాకాలంలో గ్రామాలలో నీటి నిల్వలు ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వేణుమాధవ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రణవ్, ఉపాధి హామీ ఏపీవో దయమని, తోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు స్వప్న, ప్రేమలత, సంధ్య, సంతోష్, తోపాటు తదితరులు ఉన్నారు.

## ఏకో టూరిజం ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నాలు

ప్రజాపక్షం / నందిపేట్: శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏకో టూరి జం ఏర్పాటుకు ముమ్మరంగా ప్రభుత్వ ప్రయత్నాలు సాగుతున్నాయి. పర్యాటక గురించి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ చూపుతుంది. అందుకే సోమవారం పర్యాటక శాఖ మంత్రి ఏకో టూరిజం గురించి అధికారులతో చర్చించినట్టు తెలిసింది. అటవీశాఖ, రెవెన్యూశాఖల అధికారులు గాదేపల్లి ఉమ్మెడ గ్రామాలలో స్థల పరిశీలన చేశారు. ఈ ప్రాంతంలో రిసార్ట్లు, హోటల్స్, గార్డెన్ల ఏర్పాటుకు ఉమ్మెడ, దొంకేశ్వర్, గాదేపల్లి, జలాల్ పూర్‌లలో గల శ్రీరాంసాగర్ పరివాహక ప్రాంతాలలో సుమారు 23 ఎకరాలు స్థలం కేటాయించారు. ఇందులో రిసార్ట్, హోటల్స్, గెస్ట్ హౌజ్‌లు, పర్యాటకులకు విడిది ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ప్రతి సంవత్సరం ప్రాజెక్టులో నీళ్లు తగ్గగానే ఒకవైపు పచ్చిక బయళ్లు, మరోవైపు కన్నుల పండుగ చేసే కృష్ణ జింక, నెమళ్ళు, వలస పక్షులు, ఇతర ప్రాణులు అక్కడ తిరుగుతాయి. పర్యాటకులకు ఎంతో ఆనందం కలిగిస్తాయి. ప్రతి సంవత్సరం వేసవిలో పర్యాటకుల సందడి పెరుగుతుంది. అందుకే ఏకో టూరిజం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకే అటవీశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు, దొంకేశ్వర్ మండలంలోని గాదేపల్లి, నడుమ గ్రామాలను ఆనుకొని ఉన్న గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ రిసార్ట్స్, గెస్ట్ హౌజ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఏకో టూరిజం అభివృద్ధికి ప్రయత్నాలు సాగుతున్న ముందుకు కదలడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. అందుకే ఈ ఏకో టూరిజంకు ప్రాధాన్యత పెరిగింది. అంతేకాకుండా కుస్తాపూర్‌లోని రామలింగేశ్వరస్వామి ఆలయం ఉంది. ప్రతి సంవత్సరం ప్రాజెక్టు నిండగానే నీళ్లలో మునిగిపోతుంది. వేసవిలో ప్రాజెక్టులో నీళ్ళు తగ్గగానే ఆలయం బయటపడుతుంది. చెక్కు చెదకుండా ఈ పురాతన ఆలయం ఉంటుంది. చుట్టుపక్కల గ్రామాల భక్తులు పూజలు చేస్తారు. వేలాది మంది భక్తులు బైకులపై, ఆటోల్లో వస్తుంటారు. అలాగే నందిపేట్ మండలంలోని ఉమ్మెడ సమీపంలోఉన్న ఉమామహేశ్వర ఆలయం ఉంది.అంతేకాకుండా ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలను కలుపుతూ గోదావరినదిపై వంతెన నిర్మించారు. ప్రాంతంలో రెస్టారెంట్ నిర్మించేందుకు నిర్ణయించారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిసింది.

**బోటింగ్ పాయింట్‌కు ప్రయత్నాలు...**

గోదావరి నది, ప్రాజెక్టు పరివాహక ప్రాంతాన్ని పర్యాటకుల కోసం బోటింగ్ పాయింట్ ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. బాసర నుంచి ఉమ్మెడ, గాదేపల్లి మీదుగా జలాల్‌పూర్ వరకు అందాలు వీక్షించేదుకుబోటింగ్ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతున్నాయి.

## మాదిగ శక్తి నియోజకవర్గ అధ్యక్షునిగా అంజయ్య

ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ ఆదేశానుసారం జిల్లాలో మాదిగ శక్తి నిర్మాణంలో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన తాల్లపెల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా చిలుక రాజేష్ లను నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి తెలిపారు.ఈ మేరకు మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా కల్లెపల్లి రవి మాట్లాడుతూ మాదిగలకు రాజ్యాధికారం లో న్యాయంగా రావాల్సిన వాటా కోసం ఈ నెల 21 పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన పార్లమెంటు స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాగా తమ నియామకానికి సహకరించిన సురేందర్ సన్నీ, కల్లెపల్లి రవికి అంజయ్య, రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయింపు

ప్రజాపక్షం /రామగిరి : నెల రోజులైనా తనకు న్యాయం జరగట్లేదని, న్యాయం కోసం పోరాడితే చంపేస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారని వివాహిత మంగళవారం రామగిరి పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించింది. వివరాల్లోకి వెళ్తే పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన దాసరి శివ కుమార్ తన పిల్లలని చంపుతానని బెదిరింపులకు గురి చేసి, అనంతరం పెళ్లి చేసుకుంటానని నమ్మబలికించి శారీరకంగా వాడుకుని మోసం చేసాడని మే 25 న రామగిరి పోలీస్ స్టేషన్ లో అతనిపై, అతని కుటుంబ సభ్యులపై ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా తన వద్ద నుండి డబ్బులు తీసుకుని ఇవ్వట్లేదని ఫిర్యాదులో పేర్కొంది. అయితే నెల రోజులు దాటినా దాసరి శివ ఇంకా పరారీలోనే ఉన్నాడని తెలిపింది. జూలై 8 సోమవారం సాయంత్రం బాధితురాలు మెడికల్ షాప్ వెళ్తుండగా దాసరి శివ తమ్ముడు, చెల్లెలు కేసు విషయం రాజీ పడాలని, లేదంటే చంపేస్తానని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేసింది. దాసరి శివ, అతని కుటుంబ సభ్యుల వల్ల నాకు ప్రాణహాని ఉందని, ఇప్పటికైనా వారిని అరెస్టు చేసి తనకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించింది.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం

ప్రజాపక్షం /రామగిరి : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, పర్యావరణాన్ని కాపాడుకోవాలని న ఆర్.జి3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు అన్నారు.రామగుండం3 ఏరియాలోని ఓసిపి2 ఉపరితల గని ఓ.బి డంపు పై మంగళవారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఆర్.జి3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ఉద్యోగులు కలిసి సుమారు 600 మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఎన్నో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టి, లక్షలాది మొక్కలను నాటించడం వాటిని సంరక్షించడం జరుగుతుందని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా సుమారుగా 18 వేల మొక్కలను స్వయంగా నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ పురస్కారం అందుకున్న సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరామ్ గారి మార్గదర్శకత్వంలో సింగరేణి వ్యాప్తంగా మొక్కలను నాటించి వనాలను సైతం పెంచుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా చెట్లను పెంచడం వలన కలిగే లాభాలను తెలియజేస్తూ, అవగాహన కల్పిస్తూ పరిసర గ్రామాల ప్రజలకు మొక్కలను పంపిణీ చేయించి నాటించడం జరుగుతుందన్నారు. ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రారెడ్డి, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.వెంకటరమణ, ఎస్ వో టూ జీ ఎం జి.రఘుపతి, ప్రాజెక్ట్ అధికారి కే.రాజేందర్ ఉన్నారు.

## భవిష్యత్తులో మరింతగా రాణించాలి

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన గణపతి హర్షవర్ధన్ ఇటీవల జరిగిన అండర్ 19 అథ్లెట్ రన్నింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో రాణించడం అభినందనీయమని ఎస్సై పబ్బ కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థి హర్షవర్ధన్‌ను శాలువాతో సత్కరించి, భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో మరింతగా రాణించి గ్రామానికి తల్లి దండ్రులకు మంచిపేరు తీసుకురావాలని అభినందించి, హర్షవర్ధన్‌ను ప్రతి విద్యార్థి ఆదర్శవంతంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధినేని రాజేందర్‌కు అభినందనలు

**ప్రజాపక్షం / ధర్మపురి :** తెలంగాణ వెనుకబడిన తరగతుల సాధికారత సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ గా జగిత్యాల జిల్లాకు చెందిన బాదినేని రాజేందర్ నియమితులయ్యారు. బిసిల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న రాజేందర్ సేవలను గుర్తించి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాని రామకృష్ణ గౌడ్ ఈ మేరకు బాదినేని రాజేందర్‌ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తున్నట్లు నియామక పత్రం అందజేశారు. బాదినేని రాజేందర్ ప్రస్తుతం జగితాల్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగాఆ కొనసాగుతూ ఉండడంతో పాటు బుగ్గారం జెడ్పిటిసిగా,గతంలో ధర్మపురి ఎంపిపిగా సింగిల్ విండో అధ్యక్షునిగా పని చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల బిసి సాదికారత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన రాష్ట్ర కార్యవర్గానికి ఈ మేరకు బాదినేని రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాజేందర్ నియామకం పట్ల రాష్ట్ర అధ్యక్షులు ప్రతాని రామకృష్ణ గౌడ్, గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, కౌన్సిల్ చైర్మన్ కొవ్వూరు భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి జల్లపల్లి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం రైతు వేదిక నందు శాస్త్రవేత్తలచే వరిలో స్వల్ప కాలిక రకాలు, సాగు విధానాలు, కలుపు యాజమాన్య పద్ధతులు గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల శాస్త్రవేత్త డా. గోన్యా నాయక్, డా. ఎం. మాధవి, ఇంచార్జ్ కోరుట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు వి. లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## అన్వేష్‌రెడ్డికి సన్మానం

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సుంకెట అన్వేష్ రెడ్డిని మంగళవారం రోజున టిపిసిసి సోషల్ మీడియా కో కన్వీనర్ మనోజ్ కట్ట మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు.



# అభివృద్ధి, సంక్షేమం పకడ్బందీగా అమలు చేయాలి

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. మంగళవారం వన మహోత్సవం,మహిళా శక్తి,అమ్మ ఆదర్శ పాఠశాలలు,ధరణి,సీజనల్ వ్యాదులు,ప్రజా పాలనా సేవా కేంద్రాలు,ఉద్యోగుల బదిలీలు తదితర అంశాలపై ఆమె జిల్లాల వారీగా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.వీడియో కన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాటాడుతూ,జిల్లా లో వనమహోత్సవం కార్యక్రమం విజయవంతానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నాటిన ప్రతి మొక్కకి జియో ట్యాగింగ్ చేసి,సంరక్షించాలని సూచించారు.మహిళా అబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ బడుల్లో చేపట్టిన పనుల్లో మిగిలిన వాటిని వెంటనే పూర్తిచేయాలన్నారు.జిల్లా సమాఖ్యలు మండల సమాఖ్యలతో సమావేశాలు ఏర్పాటు చేసి పనులను వేగవంతం చేయాలని సూచించారు.వర్షాలు కురుస్తున్న నేపత్యంలో రైతులంతావిత్తనాలు నాటారని,రైతులు సాగు చేసిన విస్తీర్ణం,పంటలకు సంబంధించిన వివరాలను అంచనా వేసి సరిపడినన్ని ఎరువులను అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.సీజనల్ వ్యాధులు ప్రజలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.క్రమం తప్పకుండా డ్రైనేజీలను శుభ్రం చేయాలని,మురుగు నీటిలో యాంటీ లార్వాలు వృద్ధి చెందకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి మంగళ,శుక్రవారాల్లో డ్రై డే కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. ఖాళీలు,బదిలీలకు అర్హత ఉన్న వారి జాబితాను ప్రకటించాలి.

## వేములవాడ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తా..

**ప్రజాపక్షం / వేములవాడ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంగళవారం పట్టణంలో మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణానికి సంబంధించి భూమి పూజలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ దక్షిణకాశీ వేములవాడకు విచ్చేసిన నేపథ్యంలో ఎములాడ రాజరాజేశ్వర ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత ఇంకా పెరిగిందన్నారు. ఎములాడ రాజన్నతోపాటు కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాల అభివృద్ధి కోసం ఒక ప్రణాళిక ప్రకారం కసితో పనిచేస్తున్నానని తెలిపారు. మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం సంతోషంగా వుందన్నారు. సంఘ భవన నిర్మాణం కోసం తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తనకు భారీ మెజారిటీ అందించిన వేములవాడ ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తానని, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి పనిచేస్తానని తెలిపారు. తాను అన్ని కుల సంఘాలకు నిధులు ఇచ్చానని అన్నారు. దయచేసి రాజకీయ పార్టీలకు సంబంధం లేని వ్యక్తులను కుల సంఘాల బాధ్యతలు అప్పగించాలి. పొరపాటున పార్టీలు జొరబడితే కుల సంఘాలు చీలే ప్రమాదముందని అన్నారు. అందరి సహకారంతో కుల సంఘాలు అభివృద్ధి కావాలని పేర్కొన్నారు. తనను అత్యధిక మెజారిటీతో ఎంపీగా గెలిపించిన వేములవాడ నియోజకవర్గ ఓటర్లకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 91 అంశాలకు పాలకవర్గం ఆమోదం

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పురపాలక సంఘములోని కౌన్సిల్ సమావేశ మందిరము నందు పురపాలక చైర్ పర్సన్ గందె రాధిక అధ్యక్షతన సాధారణ సమావేశము నిర్వహించారు. ఇట్టి సమావేశము నందు మొత్తం 93 అంశములను ప్రస్తావించగా, 91 అంశములకు పాలకవర్గము వారు ఆమోదము తెలిపినారు. అందులో పట్టణ సుందరీకరణలో భాగంగా పాలకవర్గము వారు సుందరీకరణకు పెద్దపీట వేస్తూ, 15వ ఆర్థిక సంఘం నిధుల రూ. 40,00,000 లతో పట్టణంలోని బస్సు డిపో క్రాస్ ఏరియా వద్ద జంక్షన్ నిర్మాణము చేయుటకు, రూ. 80,00,000లతో కరీంనగర్ రోడ్డు మరియు వరంగల్ రోడ్డు ఎంట్రన్స్ లలో వెల్ కమ్ ఆర్చ్ ల నిర్మాణము చేయుటకు గాను మరియు రాబోవు 15వ ఆర్థిక సంఘం నిధుల రూ. 32,00,000లతో పట్టణములోని 25వ, 29వ వార్డులలో ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ వారు ఆమోదము తెలిపినారు. హుజూరాబాద్ పట్టణమును స్వచ్ఛ హుజూరాబాద్ గా తీర్చిదిద్దే క్రమములో 15వ ఆర్థిక సంఘం నిధులతో చెత్త సేకరణ కొరకు నూతనముగా కొనుగోలు చేసిన నాలుగు (4) హుజూరాబాద్ స్వచ్ఛ ఆటో ట్రాలీలను పురపాలక చైర్ పర్సన్ శ్రీమతి గందె రాధిక ప్రారంభించడం జరిగినది. వర్షాకాలము దృష్ట్యా పారిశుద్ధ్య కార్మికులకు ఎలాంటి అపాయములు మరియు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు బూట్లు, సబ్బులు, కొబ్బరి నూనె, మాస్కులు, చేతి గ్లౌసులు, బట్టలు పంపిణీ చేయడం జరిగినది. ఔట్ సోర్సింగ్ సిబ్బంది యొక్క కాలపరిమితి ముగిసినందున తిరిగి ఒక సంవత్సరమునకు అనగా తేదీ: 01.04.2024 నుండి తేదీ: 31.03.2025 వరకు రెన్యువల్ చేయుటకు మరియు వీరి వేతనముల మొత్తం రూ. 3,41,36,616 లు పురపాలక సంఘ సాధారణ నిధుల నుండి చెల్లించుటకు, రూ. 2,83,900లతో పారిశుద్ధ్య నిర్వహణకు వినియోగించే ట్రాక్టర్లు, ఆటో ట్రాలీలను రిపేరు చేయుటకు రూ. 1,10,500లతో ఇంటింటికీ చెత్త సేకరణకు వినియోగించే తోపుడు బండ్లను రిపేరు చేయించుటకు, రూ. 75,300లతో నీటి సరఫరా నిర్వహణకు వినియోగించే మోటార్లు చెడిపోయిన వాటిని రిపేరు చేయించుటకు, రూ. 10,00,000లతో ఇంటి పన్నులు, నల్లా పన్నులు వసూలు చేయుటకు గాను నూతనముగా వచ్చిన వార్డు అధికారులకు హ్యాండ్ హెల్ మెషిన్లు కొనుగోలు చేయుటకు, ప్రస్తుత వర్షాకాలము దృష్ట్యా దోమల నివారణ కొరకు రూ. 1,22,500లతో మలాథీన్ మరియు కింగ్ ఫాగ్ కెమికల్స్ కొనుగోలు చేయుటకు కేటాయించారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం




మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ

**ప్రజాపక్షం/చొప్పదండి:** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో దోహదం చేస్తాయని చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ అన్నారు. చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డులో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజు ఆద్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటింటికీ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. మొక్కలు మానవాళికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్,ఇంచార్జ్‌సానిటరీ ఇన్స్‌పెక్టర్ ఎన్నం అంజయ్య, జూనియర్ అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివాని, వార్డు ఆఫీసర్లు లక్ష్మయ్య, మహేష్, సాగర్, వీరేశం, కొమురయ్య మల్లయ్య, ప్రకాష్, ప్రకాష్, జ్యోతిఉన్నారు.

## సుల్తానాబాద్ కోర్టు ఏజిపిగా ఆవుల లక్ష్మిరాజం

**ప్రజా పక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా సుల్తానాబాద్ కు చెందిన సీనియర్ న్యాయవాది ఆవుల లక్ష్మి రాజంను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, బార్ అసోసియేషన్ న్యాయవాదులకు ఆవుల లక్ష్మి రాజం కృతజ్ఞతలు తెలిపారు. ఆవుల లక్ష్మి రాజం నియామకం పట్ల సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ కార్యవర్గం హర్షం వ్యక్తం చేశారు.

## నూతన ఎస్ఐతో భేటీ

**ప్రజాపక్షం/ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ రెండవ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నరేష్ కుమార్ ని మంగళవారం మండలంలోని కదంబపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోస్కుల సదయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## 22 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 22 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ సుల్తానాబాద్ మండలంలో పలు గ్రామాల్లో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, ఐతరాజ్ పల్లి గ్రామంలో యార్ల మల్లయ్య ఇంటి వద్ద ఆటోలో తరలించడానికి సిద్ధంగా ఉన్న 22 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని అన్నారు. సదరు రేషన్ బియ్యాన్ని పెద్దపల్లి ఎం.ఎల్.ఎస్ పాయింట్ కు తరలించామని తెలిపారు . యార్ల మల్లయ్యపై ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోడ్డుపై ప్రయాణం ఎలా?

(1వ పేజీ తరువాయి)



రహదారి మూలమలుపు నుండి దర్యపూర్ మీదుగా గాజులపల్లి వరకు సుమారు 12 కిలోమీటర్ల మేర రహదారి గతంలో నడిచిన ఇసుక లారీల వల్ల భారీగా గుంతలు ఏర్పడ గా ఆ గుంతలను ఎర్ర మట్టితో పూడ్చడంతో ఆ మట్టి గుంతల్లో వర్షపు నీరుకు నిలిచి బురద మయంగా మారింది. రహదారిపై గుంతలు పడి అధ్వానంగా మారి ప్రయాణించేందుకు వీలు లేకుండా పోయింది. దీంతో మంథని ఆర్టీసీ బస్సు సమయానికి బస్సు నడపలేక ఈ దారి వెంట రావడానికి నాన్న ఇబ్బందులు పడుతున్నారు. కాగా గుంతల మయంగా ఉన్న రహదారి మరమ్మతులు చేస్తేనే బస్సు రాకపోకలు సాగిస్తుందని ఆర్టీసీ అధికారులు పలుమార్లు తెలిపినప్పటికీ గుంతలరోడ్డు మాత్రం పూడ్చడం లేదని ఆర్టీసీ అధికారులు తెలిపారు. మంథని, ఓడేడ్ ప్రధాన రహదారిపై నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రిళ్లు ద్విచక్ర వాహన చోదకులు గోతుల్లో పడి క్షతగాత్రులతున్నారు. గుంతల మయంగా మారిన ఈ ప్రధాన రహదారులను అభివృద్ధి పర్చాలని పాలకులు, అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవటంలేదని ఎన్నికల సమయంలో పలుపార్టీ నాయకులు రోడ్లు అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల అభివృద్ధి పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.